## క్లుప్తంగా

### ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంలీగల్: వచ్చేనెల 4న హైదరాబాదులోని జలవిహార్‌లో నిర్వహించే తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు బిచ్చల తిరుమలరావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.. న్యాయవాదుల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోయినపల్లి వినోద్‌కుమార్, కాలేరు వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సుగుణరావు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, ముక్తేశ్వరరావు, చందు, తన్నీరు వెంకటరామారావు, చంద్రశేఖర్ గుప్తా, ఆనంద్, అమీర్ ఖాన్, పిడతల రామ్మూర్తి, దుర్గ, మణిమాల, చింతల వెంకటేశ్వర్లు, లింగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాది మృతికి సంతాపం

ఖమ్మం లీగల్: ఖమ్మంకు చెందిన సీనియర్ న్యాయవాది టి.వి.సాంబశివరావు మృతిచెందగా బార్ అసోసియేషన్ సంతాపం తెలుపుతూ సోమవారం ఖమ్మం కోర్టులో విధులు బహిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదిరాజు లక్ష్మీనారాయణ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు ఉన్నారు.

### స్వాతంత్య్ర సమరయోధుడికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

రఘునాథపాలెం: కోయచలక మాజీ సర్పంచ్, స్వాతంత్య్ర సమరయోధుడు అమరం దాసయ్య(86) సోమవారం మృతి చెందాడు. అమరం దాసయ్య మృతిపై పలువురు నివాళులర్పించారు. కోయచలకు గ్రామంలో వారి స్వగృహంలో ఉంచిన దాసయ్య మృతదేహాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసయ్య సేవలు ఎనలేనివని కొనియాడారు. అదేవిధంగా నాయకులు మేకల శ్రీనివాసరావు, శాఖమూర్తి. శ్రీనివాసరావు, ఆకుల గాంధీ, చెరుకూరి భిక్షమయ్య, తోట వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ తదితరులు నివాళులర్పించారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | లియో |
| వినోద | భగవంత్ కేసరి |
| సాయిరాం | భగవంత్ కేసరి |
| ఆదిత్య | మ్యాడ్ |
| శ్రీనివాస | టైగర్ |
| సుందర్ | ఓటు, ఒక్కడే |

- ఖమ్మం గాంధీచౌక్

### ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 28 | బచ్చలికూర | 2 |
| వంకాయ | 36 | | 10 |
| బెండకాయ | 30 | పాలకూర | 3 |
| పచ్చిమిర్చి | 40 | | 20 |
| కాకర | 36 | చుక్కకూర | 3 |
| బోడ కాకర | 80 | | 20 |
| బీర | 36 | తోటకూర | 2 |
| దొండ | 24 | | 10 |
| పొట్లకాయ | 36 | గోంగూర | 2 |
| చిక్కుడు | 96 | | 10 |
| గోరుచిక్కుడు | 30 | మెంతికూర | 3 |
| క్యాబేజీ | 20 | | 10 |
| క్యాలీఫ్లవర్ | 20 | కొత్తిమీర | 1 |
| ఆలుగడ్డ | 24 | | 20 |
| చామగడ్డ | 46 | పుదీన | 1 |
| క్యారెట్ | 36 | | 20 |
| క్యాప్సికం | 56 | -ఖమ్మం వ్యవసాయం | |

# బెల్ట్ తీస్తున్నారు..

**అక్రమ మద్యంపై ఎక్సైజ్ కొరడా**
- గుడుంబా, బెల్ట్‌షాపులపై విస్తృతంగా దాడులు
- డివిజన్‌లో రూ.4 లక్షల మద్యం స్వాధీనం
- 413 మంది బైండోవర్.. నాటుసారా విక్రేతలు నలుగురు అరెస్ట్



ముదిగొండలో బెల్ట్‌షాపు నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న పోలీసులు(ఫైల్)

నేలకొండపల్లి: శాసనసభ ఎన్నికల్లో మద్యం అక్రమ సరఫరానుకట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ ముమ్మర తనిఖీలు చేపడుతుంది. పాలేరు నియోజకవర్గంలో విస్తృత దాడులతో దడ పుట్టిస్తున్నారు. దాదాపు రూ.4 లక్షల విలువైన మద్యంను స్వాధీనం చేసుకున్నారు. పాలేరు డివిజన్‌లోని నాలుగు మండలాలలో బెల్ట్‌షాపులపై నిఘా పెంచి అనుమానిత ఇళ్లలో దాడులు చేస్తున్నారు. మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్వాహకులకు ఎక్సైజ్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి రావటంతో మద్యం అక్రమ విక్రయాలకు తావు లేకుండా పర్యవేక్షిస్తున్నారు. అయినా గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా, బెల్ట్‌షాపులను కొనసాగుతున్నాయన ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**అనుమానిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా...**

నియోజకవర్గంలో అనుమానిత ప్రాంతాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. సర్కిల్‌లోని కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ మండలాల్లో అనుమానిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. బెల్ట్‌షాపుల నిర్వాహకుల వివరాలు సేకరిస్తున్నారు. తిరుమలాపురం, కూసుమంచి మండలాల్లో ఎక్కువగా తండాలు, సుదూర ప్రాంతాలు ఉండటంతో పాటు అటవీ ప్రాంతాలు ఉన్న గ్రామాలను ఎంపిక చేసి, గుడుంబా తయారీ లేకుండా నిఘా పెంచారు. సిబ్బంది రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్నారు. నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలు తగ్గించేందుకు శ్రమిస్తున్నారు.

**రూ.4 లక్షల మద్యం స్వాధీనం..**

నియోజకవర్గంలో ఇప్పటి వరకు నేలకొండపల్లి సర్కిల్‌లో నాటుసారా విక్రయిస్తున్న వారిపై 48 మందిపై కేసులు నమోదు చేసి నలుగురును అరెస్ట్ చేశారు. పానకం 21 వేల లీటర్లు, ఐడీ 85 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 36 మందిపై 39 కేసులు నమోదు చేశారు. దాదాపు రూ.4 లక్షల విలువైన మద్యంను స్వాధీనం చేసుకున్నారు. సర్కిల్‌లో మొత్తం 413 మంది బైండోవర్ చేశారు. బెల్లం 70 కేజీలు, పటిక 2 కేజీలు, అనుమతులు లేకుండా కల్లు విక్రయిస్తున్న వారి పై 6 కేసులు నమోదు చేశారు. 270 లీటర్ల కల్లు ను పారబోశారు. అదే విధంగా 15,925 కేజీల గంజాయి (రూ.3,98,125) స్వాధీనం చేసుకుని ఇద్దరు పై కేసులు నమోదు చేశారు.

**సహించేది లేదు**



నేలకొండపల్లి సర్కిల్‌లో బెల్ట్ షాపులు తీస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడైనా చాటుమాటు గా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం. సర్కిల్ మొత్తం నిఘాతో జల్లెడపడుతున్నాం. ఎక్కడైనా సారా తయారీ చేసినా, మద్యం అమ్మకాలు చేపట్టినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

– కుమ్మరి పోశెట్టి, ఎక్సైజ్ సీఐ, నేలకొండపల్లి

## మరోమారు ఆశీర్వదించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: పాలేరు శాసనసభ్యుడిగా విజయం సాధించేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం, అమ్మగూడెం గ్రామాల్లో సోమవారం ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.. అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, రైతు సమన్వ సమితి మండల అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గండు సతీష్, వివిధ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కుమార్తె దీప్తి ప్రచారం**

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయి, బీరోలు గ్రామాలలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె దీప్తి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల కష్ట సుఖాలలో ఎల్లప్పుడు అందుబాటులో ఉండే ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీరోల సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి ఎంపీటీసీ ఏనుగుల మాలతి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వరి

ఖమ్మంరూరల్: ఎన్నికల విధుల్లో సెక్టార్ అధికారులు, డీటీలు, ఏపీఓలు అప్రమత్తంగా ఉండాలని ఆర్‌ఓ రాజేశ్వరి తెలిపారు. సోమవారం ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆర్‌ఓ మాట్లాడుతూ... పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు అవసరమైన మౌళిక సదుపాయాలు చూసుకోవాలని తెలిపారు. ఓటింగ్ సమయంలో ఓటింగ్ యంత్రాలలో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఏర్పడితే వెంటనేపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వీవీ ప్యాట్‌ల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బీవీ. రామకృష్ణ, సెక్టార్ అధికారులు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల యూనిట్లు ఇవ్వకుండా మోసం



మాట్లాడుతున్న మల్లిబాబు

నేలకొండపల్లి: యాదవులు, కురుమలను నమ్మకద్రోహంతో మోసం చేసిన బీఆర్‌ఎస్, కేసీఆర్‌ను గద్దె దించాలని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మండలకేంద్రంలో సోమవారం సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గొర్రెల యూనిట్లు అందిన కాడికల్లా అప్పులు తెచ్చి డీడీలు తీస్తే నేటి వరకూ యూనిట్లను ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల కాపరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ఆరేళ్లుగా ఈ పథకం ప్రారంభించినప్పటికీ నేటి వరకు కూడా అందరికి యూనిట్లను ఇవ్వలేని అసమర్థత ప్రభుత్వం అన్నారు. ఎన్నికల వచ్చేసరికి యూనిట్లు వస్తామని మరోమారు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెలకాపరికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు చిలకల భూషయ్య, బండి రామారావు, చిలకల లింగయ్య, జడ వెంకటేశ్వర్లు, చిలకల వెంకయ్య, గోళ్ల హనుమంతు, మేకల శ్రీను, పచ్చిపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక అభ్యున్నతికి ప్రాజెక్టులు దోహదం



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంసహకారనగర్: ప్రాజెక్టులు విద్యార్థుల్లో మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మమత ఆస్పత్రి రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో సీబీఎస్ బ్రాంచ్ ఎస్.బ్యాచ్ విభాగంలో చదువుతున్న సాయిలోకేష్ దసరా సెలవుల ప్రాజెక్టును పువ్వాడకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రాజెక్టు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే సుల్తాన్



ఖమ్మంవన్‌టౌన్: సుల్తాన్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి



నేలకొండపల్లి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న సొసైటీ చైర్మన్

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్ సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వైఎస్సార్‌టీపీ నాయకుడు తుంపాల క్రిష్ణమోహన్, సీటీ లైబ్రరీ చైర్మన్ మహ్మద్ ఆశ్రిఫ్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెనుగొండ శ్రీనివాసరావులు ఉన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జావీద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సింగం అంజయ్య, జహీర్, శ్రీనివాస్ నాయక్‌తో సహా సుమారు 300 మంది, 38వ డివిజన్‌లో సయ్యద్ ఆక్రంలు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు. సోమవారం గ్రామంలో పర్యటన సందర్భంగా పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా బైరవునిపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మరికంటి ఉమారాణి ఆధ్వర్యంలో 16 కుటుంబాలు శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జెండాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**తుమ్మల ఆధ్వర్యంలో..**

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్‌లో కార్పొరేటర్ లకావాత్ సైదులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గొడుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్‌లోని వైఎస్సార్ నగర్‌లో వివిధ పార్టీలకు చెందిన వారు మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన షేక్ పాషా, నాగేశ్వరరావు, విష్ణు, మహేష్‌తో సహా సుమారు 200 కుటుంబాలు చేరినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడేవారినే ఎన్నుకోవాలి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్: రాబోయే ఎన్నికల్లో అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడేవారినే ఎన్నుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్‌ఎస్, బీజేపీలు కులం, మతం, డబ్బు, అవకాశవాద విధానాలతో ఎన్నికల్లో పోటీ చేయడానికి వస్తున్నారని ప్రజాస్వామ్యంలో అది అత్యంత ప్రమాదకరమన్నారు. నవంబర్7న పాలేరు నియోజకవర్గానికి సీపీఎం అభ్యర్థి నామినేషన్ వేస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభ్యుదయవాదులు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి నంద్ర. ప్రసాద్, నాయకులు వి. సుదర్శన్‌రెడ్డి, టి. వెంకట్రావు, రామయ్య, టి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎం. నాగేశ్వరరావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న ప్రసాద్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండా, జలగంనగర్, నాయుడుపేటలలో పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. గోనె భుజంగరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, బాణోత్ కిషోర్, ఏ.శ్రీను, ఏ.అశోక్‌నాయక్, మల్లయ్య, వెంకటరమణ, నరేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఐతగాని జానకమ్మ మృతి చెందగా జానకమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, సర్పంచ్ పందిరి పద్మా సత్యనారాయణరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, హఫీజుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, ఎడవెల్లి రాంరెడ్డి ఉన్నారు.

## అవినీతికి పాల్పడిన వారిని పార్టీలోకి తీసుకోం..



మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంఅర్బన్: జనం కష్టంతో గెలిచిన కార్పొరేటర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి రావాలని చూస్తున్నారని, అవినీతి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోమని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. యథారాజా తథా ప్రజా అన్నట్లు నాయకుడు ఎలా వుంటే కార్యకర్తలు అలా ఉంటారన్నారు. తాను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే కాంట్రాక్టర్లను బెదిరించి కంపెనీ పనులు లాక్కోవడం దురదృష్టకరమన్నారు. రానున్న ఎన్నికల్లో తనని భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణ రావు, రావూరి కరుణ, యండి ముస్తఫా, సాధు రమేష్ రెడ్డి, లకావత్ సైదులు నాయక్, బండి నాగేశ్వర రావు, తోట ప్రసాద్, షేక్ బడేసాబ్, బొందల రామారావు, గోరేమియా,షేక్ అక్తర్, మదార్ సాహెబ్, రియాజ్ పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను ఓడించి సోనియమ్మకు గిఫ్ట్ ఇవ్వాలి




మాట్లాడుతున్న కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఈసారి కేసీఆర్‌ను ఓడించి ఫాం హౌస్‌కె పరిమితం చేసి, తెలంగాణ సహకారం చేసిన సోనియమ్మకు గిఫ్ట్‌గా ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు కోరారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమద్రోహులను అందలం ఎక్కించిన కేసీఆర్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, ఇంటికి పరిమితం చేసే దాకా ఉద్యకారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అర్వపల్లి విద్యాసాగర్, గోపగాని శంకర్‌రావు, వీరభద్రం, పద్మాచారి, ప్రభాకర్, మస్తాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు వాసయ్య

తిరుమలాయపాలెం: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు వాసయ్య ఆదర్శ కమ్యునిస్టుగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉండిపోతారని ఐలు నాయకులు కొల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పిండిప్రోలులో వాసయ్య మూడో వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ప్రజాపంథా జిల్లా నాయకులు గుర్రం అచ్చయ్య ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఆనందరావు, ప్రజాపంథా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కొల్లి సత్యనారాయణ

## పండ్లు పంపిణీ

తిరుమలాయపాలెం: జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా సోమవారం తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, నాయకులు పాల్గొన్నారు.

మండలంలోని బచ్చోడు, కొక్కిరేణి గ్రామాల్లో నిర్వహించిన శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాల్గొని శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, అరవిందరెడ్డి మాజీ ఎంపీపీ అశోక్ బచ్చోడు సర్పంచ్ రామసహాయం హరితారెడ్డి, హస్నాబాద్ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, నాయకులు మోరపాక నాగయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, వనవాసం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం రాపర్తినగర్: నవంబర్1న ఖమ్మం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే యువజన సింహగర్జన పోస్టర్లను సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసి సమావేశంలో తెలంగాణ యూత్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి అజయ్ మాట్లాడుతూ.. నీళ్ల, నిధులు నియామకాలు వస్తాయని యువత ముందు వరుసలో నిలబడి కొట్లాడి, 12 వందల మంది ప్రాణాలర్పించారన్నారు. ఈ నిరంకుశ పాలననీ పాతిపెట్టటానికి మరో ఉద్యమం మొదలు పెడుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సంపత్, నాయకులు నాగచారి, నరేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యమకారులను పట్టించుకోకపోవడం సరికాదు



మాట్లాడుతున్న అచ్చుతరావు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులను పట్టించుకోవటం లేదని బీఆర్‌ఎస్ పాలేరు మాజీ ఇన్‌చార్జ్, నెల్లూరు అచ్చుతరావు ఆరోపించారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2001 నుంచి ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తమకు తమ నియోజకవర్గంలో ఉద్యమకారులను ఏ కార్యక్రమానికి పిలవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమంలో ఆర్థికంగా నష్టపోయి ఆరోగ్యాలు దెబ్బతిని ఇల్లు గడవని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఊసేలేకపోవటం దారుణమన్నారు. ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల నుంచి తమ అభ్యర్థులను నిలబెడతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.రమేష్ నాయక్, పి.వెంకన్న, ఉపేందర్, పి.బాబు, బి.నాగేశ్వరరావు, కల్యాణం నాగేశ్వరరావు, కృష్ణ, అశోక్‌రెడ్డి, చిన్నారెడ్డి, గంగారెడ్డి, మల్లయ్య, రాజు, బాలాజీ, శ్రీను, చందులాల్, భాస్కర్, రాజేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగేందుకు గెలిపించండి



ప్రచారం చేస్తున్న ఆర్‌జేసీ కృష్ణ, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: తొమ్మిదేళ్లలో ఖమ్మం నగరం మహానగరాలకు దీటుగా అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మరోసారి మంచి మెజారిటీతో గెలిపించాలని అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల(ఆర్‌జేసీ) కృష్ణ కోరారు. సోమవారం నగరంలోని 46,47 డివిజన్లలో ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్లల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, 47వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్న మల్లేశం, ఎస్‌కె జానీమియా, నాయకులు దేవర వెంకన్న, ఎస్.వుప్పలయ్య, జి.నాగులు, టి.భాస్కర్, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.